క్లుప్తంగా

కొయ్యాంలో నీలమ్మతల్లి ఊరేగింపు ఉత్సవం



అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాం గ్రామంలో గ్రామ దేవత ఉత్సవాల్లో భాగంగా నీలమ్మ తల్లికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 25 వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి శనివారం ప్రారంభించారు. పనుల్లో నాణ్యత ఉండేలా పర్యవేక్షించాలని ఇంజినీరింగ్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, కాంట్రాక్టర్ సీపాన వెంకటరమణ, నాయకులు సత్తారు గోపి, పైడి వాసుదేవరావు పాల్గొన్నారు.

యువత రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

శ్రీకాకుళం కల్చరల్: చేయిచేయి కలుపుదాం సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం న్యూ బ్లడ్ బ్యాంక్ శ్రీకాకుళం సహకారంతో 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని డాక్టర్ లుకలాపు గిరిబాబు ప్రారంభించారు. సంఘం ప్రెసిడెంట్ ఎస్.సంతోష్ మాట్లాడుతూ రెండేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ సంతోష్, కార్యదర్శి బి.వినోద్ కుమార్, సభ్యులు రమణ, సతీష్, బాలు, మణి, సాయి, యువరాజ్, బ్లడ్ బ్యాంకు మేనేజర్ మణికంత, మెడికల్ ఆఫీసర్ చక్రవర్తి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



జె.ఆర్.పురంలో చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: వేసవితాపం దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జె.ఆర్.పురంలో గ్రామ పంచాయతీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బవిరి రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నింటి సత్యంనాయుడు, టీకె బ్రహ్మాజీ, వద్దాది పాణికుమార్, పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుస్తుల వితరణ



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

లావేరు: మండలంలోని జీజీవలసలో శనివారం సామాజిక న్యాయవారోత్సవాలు నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఇజ్జాడ శ్రీనివాసరావు తన సొంత నిధులతో దుస్తులు కొనుగోలు చేసి ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి నడుకుదిటి ఈశ్వరరావు చేతుల మీదుగా గిరిజనులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పీవీ రత్నం, ఎంపీటీసీ టొంపల సంజీవురావు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షురాలు మీసాల దేవుడమ్మ, పతివాడ అప్పలనాయుడు, గురాల రఘునాథ్, దన్నాన రాజేంద్ర, దుక్క ఆదినారాయణ, ఎం.రమేష్ పాల్గొన్నారు.

రక్తదాతలకు సర్టిఫికెట్లు



రక్తదాతలకు షీల్డ్ అందజేస్తున్న దృశ్యం

రణస్థలం: సినీనటుడు అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా రణస్థలంలో అభిమానులు రక్తదానం చేశారు. సేకరించిన బ్లడ్ యూనిట్లను శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. కార్యక్రమంలో రణస్థలం అల్లు అర్జున్ ఆర్మీ టీం అభిమాన సంఘ నాయకులు మైలపల్లి బన్నీ, ఇడదాసుల విద్యా ఆరోగ్య ఫౌండేషన్ అధ్యక్షుడు ఇ.తిరుపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

నగరం నిద్రపోతున్న వేళ..!

- వేసవిలో చోరీల కట్టడికి పోలీసుల ముందస్తు చర్యలు
- పెరిగిన రాత్రి గస్తీలు
- టౌన్ పరిధిలో 60 సీసీ టీవీ ఫుటేజీ పాయింట్లు



పట్టణంలోని ఏటీఎం సెంటర్ వద్ద తనిఖీ



నగరంలో రాత్రిపూట సిబ్బందితో కలిసి గస్తీ నిర్వహిస్తున్న డీఎస్పీ మహేంద్ర మాతే

శ్రీకాకుళం క్రైమ్ : వేసవి సీజన్ వచ్చిందంటే చాలు కొందరు టూర్లకు ప్లాన్ చేస్తుంటారు. మరికొందరు స్వగ్రామాలకు, దైవ దర్శనాలకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంటారు. ఇదే సమయంలో దొంగలు సైతం తమచేతులకు పని పెడుతుంటారు. రాత్రివేళ రంగంలోకి దిగి తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని విలువైన వస్తువులతో పరారవుతుంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. రాత్రి గస్తీలు పెంచారు. విలీన పంచాయతీలతో కలిపి నగర జనాభా సుమారు రెండు లక్షలు మంది ఉంటారు. 200 నివాస కాలనీలు న్నాయి. వీటన్నింటినీ కవర్ చేస్తూ 60 సీసీ ఫుటేజీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రాత్రివేళ నిరంతరం గస్తీ కాస్తున్నారు. అయినప్పటికీ చిన్న చిన్న చోరీలు జరుగుతునే ఉన్నాయి. ఈ నేపథ్యంలో పౌరులు కూడా తమవంతు బాధ్యతగా చోరీల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. షాపింగ్‌మాల్స్, అపార్ట్‌మెంట్లు వాళ్లే కాక ముఖ్య కూడళ్లలోని నివాసగృహాలవారు, కాలనీవాసులు సమీపంలో సీసీ ఫుటేజీ కెమెరాలు స్వచ్ఛందంగా పెట్టుకుంటే చోరీలు జరిగేందుకు అంతగా ఆస్కారముండదని అంటున్నారు.

ముందస్తు సమాచారమివ్వాలి..



ప్రజలు అప్రమత్తంగా ఉంటే మంచిది. అనుమానాస్పద వ్యక్తులు కనిపించేటప్పుడు పోలీసులకు సమాచారమివ్వాలి. క్యాంపులకు వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. లేదంటే వెంట తీసుకుపోవాలి. ముందు సమాచారమిస్తే పరిసరాల్లో పోలీసులతో బీట్లు వేయిస్తాం. ఎస్పీ ఆదేశాలతో నాలుగు నెలలుగా నైట్ బీట్లు పెంచాం. 60 సీసీ ఫుటేజీ పాయింట్లున్నాయి.

– మహేంద్ర మాతే, డీఎస్పీ, శ్రీకాకుళం సబ్ డివిజన్



నైట్‌బీట్‌లో పాల్గొన్న పోలీసులు

ఎల్‌హెచ్‌ఎమ్ఎస్ సేవలు..



ఎవరైనా క్యాంపులకు వెళ్తే ఎల్‌హెచ్‌ఎమ్ఎస్ (లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్) సేవలు వినియోగించాలి. వెళ్లే ముందు పోలీసులకు సమాచారమిస్తే వారింటికి సీసీ కెమెరా అమర్చి యజమాని మొబైల్‌కు, పోలీస్ కంట్రోల్ రూమ్‌కు జీపీఎస్ ద్వారా అనుసంధానిస్తారు. ఐదారు సెకన్లలోనే చోరీకి వచ్చినవారి కదలికలను కంట్రోల్ రూమ్‌కు చేరవేస్తుంది.

– పప్పల శ్రీనివాసరావు, సీఐ, రెండో పట్టణ పోలీస్ స్టేషన్

ప్రత్యేక దృష్టిసారించాం



ఉన్నతాధికారుల ఆదేశాలతో చోరీల నివారణపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. ముఖ్యంగా ప్రజలలో అవగాహన పెరగాలి. వేసవిలో రాత్రిపూట దొంగల బెడద ఎక్కువగా ఉంటుంది. మనం జాగ్రత్తలు వహిస్తే ఎవరూ ఏమీ చేయలేరు.

– ఎల్.సన్యాసినాయుడు, సీఐ, ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్

నైట్ బీట్లు పెంచాం..



ఎస్పీ ఆదేశాలతో నైట్‌బీట్లు పెంచాం. లాడ్జీలు, బస్ స్టేషన్లలో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నాం. అర్ధరాత్రి సినిమా చూసి వచ్చేవారి టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి వారు నిజంగా వెళ్లారా లేదా అన్నది తెలుసుకుంటున్నాం. పాత నేరస్తులను పాపిలాన్ పరికరం ద్వారా గుర్తిస్తున్నాం..

– ఎం.ప్రవల్లిక, ఎస్ఐ, ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్

ఐడీ కార్డు తప్పనిసరి..



రాత్రి వేళల్లో బయట తిరిగే వారికి తప్పక ఐడీ కార్డు ఉండాలి. వారు తిరిగేందుకు కారణంగా కూడా సరిగ్గా ఉండాలి. లేదంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఏటీఎం సెంటర్లు, షాపింగ్ మాల్స్, ముఖ్య కూడళ్లలో నిరంతరం రాత్రి పూట గస్తీ చేస్తాం.

– కె.వెంకటేష్, రెండో పట్టణ ఎస్ఐ

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

లావేరు: లావేరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా శ్రీరామలీల మహోత్సవం

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శనివారం శ్రీరామలీల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మేడూరి జయకృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కాలువ పనులు చేపట్టాలి

అరసవల్లి: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జెడ్పీటీసీలు పలు సమస్యలు ప్రస్తావించారు. ఉపాధి పనుల్లో భాగంగా చెరువులు కాకుండా సాగునీటి కాలువలను తవ్వితే రైతులకు మేలు జరుగుతుందని.. అవి కూడా వర్షాకాలంలోగా చేయాలని జి.సిగడాం జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ కోరారు.

ఎచ్చెర్ల మండలం ఎస్సీ కాలనీలో జగనన్న లేఅవుట్ స్థలంపై కోర్టులో కేసు నడుస్తున్నందున.. ప్రత్యామ్నయ స్థలాన్ని గుర్తించాలని జెడ్పీటీసీ బల్లాడ హేమమాలిని రెడ్డి ఇన్‌చార్జి కలెక్టర్ నవీన్‌ను కోరారు. కొవ్వాడ అణువిద్యుత్ కేంద్ర ప్రతిపాదిత పంచాయతీల్లో మంచినీటి ఇబ్బందులు ఉన్నాయని, రణస్థలం మండలానికి విద్యుత్, హౌసింగ్ తదితర శాఖాధికారులు పట్టించుకోవడం లేదని రణస్థలం జెడ్పీటీసీ టొంపల సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన



కొండములగాంలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. కొండములగాంలో శనివారం గడపగడపకు – మన ప్రభుత్వం నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో అందిన సంక్షేమ పథకాల లబ్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలో అన్ని వీధుల్లోనూ సీసీ కాలువలు, రహదారులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, నాయకులు మహంతి పెదరామినాయుడు, రాయపురెడ్డి భుజంగరావు, చిల్ల వెంకటరెడ్డి, గొర్లె అప్పలనర్సునాయుడు, మహంతి చినరామినాయుడు, గురాన మానస, కొండములగాం సర్పంచ్ గొర్లె మంజులాదేవి, ఎంపీటీసీ రెడ్డి లక్ష్మి, గొర్లె అప్పలనాయుడు, రెడ్డి వాసుదేవరావు, కలిశెట్టి కన్నంనాయుడు, మజ్జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీల్‌మార్కర్‌తో అధిక దిగుబడులు



అవగాహన కల్పిస్తున్న రీజనల్ మేనేజర్ హరిబాబు

లావేరు: వీల్ మార్కరుతో మొక్కజొన్న పంట సాగు చేయడం వల్ల మంచి దిగుబడి వస్తుందని రెడ్డీస్ ఫౌండేషన్ రీజనల్ మేనేజరు ఆర్.హరిబాబు అన్నారు. చినలింగాలవలసలోని మీసాల రాము పొలంలో దున్నకుండా డబుల్‌వీల్ మార్కర్ సాయంతో పంటకోత ప్రయోగం నిర్వహించి దిగుబడి అంచనా వేశారు. ఈ పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు పి.తవిటినాయుడు, ఆర్.కృష్ణ, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు లంక అబ్బినాయుడు, రైతులు పాల్గొన్నారు.

చురుగ్గా స్టోన్ ప్లాంటేషన్

లావేరు: మండలంలోని జీజీ వలస, గోవిందపురం, పెదలింగాలవలస గ్రామాల్లో శనివారం సమగ్ర భూముల సర్వేలో భాగంగా స్టోన్ ప్లాంటేషన్ చేపట్టారు. ఆయా గ్రామాల్లో భూముల సర్వే పూర్తి కావడంతో మండల ఇన్‌చార్జి సర్వేయరు రామకృష్ణ, సచివాలయాల సర్వేయర్లు ప్రకాష్, తేజ, జగదీష్, రఘునాథ్‌లు శనివారం హద్దురాళ్లు ఏర్పాటు చేయించారు.

సైబర్ మోసాలతో జాగ్రత్త




అవగాహన కల్పిస్తున్న సీఐ సన్యాసినాయుడు

శ్రీకాకుళం క్రైమ్ : సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఒకటో పట్టణ సీఐ లెంక సన్యాసినాయుడు అన్నారు. శ్రీకాకుళంలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహిళల భద్రత – మా బాధ్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తెలియని వ్యక్తులకు ఫోన్ నంబర్లు ఇవ్వకూడదని, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల్లో చాటింగ్ చేయకూడదని హితవుపలికారు. ఫొటోలను అశ్లీలంగా మార్చి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడతారని, జాగ్రత్తలు వహించాలన్నారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్‌పై అవగాహన ఉండాలన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఒకటో పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో పారిశుద్ధ్య పనులు

ఎచ్చెర్ల: మండల కేంద్రం ఎచ్చెర్లలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జరుగుళ్ల శంకరరావు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రజలందరి బాధ్యతని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణరావు, నాయకులు ఎల్లయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.

పుష్పాలంకరణలో వెంకన్న



శ్రీకాకుళం నగరంలోని చిన్నబజారులో వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శించుకున్నారు.

– శ్రీకాకుళం కల్చరల్

నకారా సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు

శ్రీకాకుళం కల్చరల్: విశ్రాంత ఉద్యోగులకు పింఛన్లు రావడానికి ఆద్యుడైన డి.ఎస్.నకారా సేవలు చిరస్మరణీయమని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. నగరంలోని శాంతాకల్యాణ్ అనురాగ నిలయంలో నకారా జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పింఛనుదారులంతా నకారాను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు బి.మల్లేశ్వరరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎంఎస్ఆర్ఎస్.ప్రకాశరావు, పి.నరసింహమూర్తి, కార్యదర్శి కె.సోమసుందరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఎస్.ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు బి.జయలక్ష్మి, కోశాధికారి వి.నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి డి.చిరంజీవరావు, నవజీవనరావు, జి.సత్యవతి, పి.అన్నపూర్ణ, డి.ఎ.నరసమ్మ, టి.లక్ష్మీబాయి పాల్గొన్నారు.

మదుములు బాగుచేయాలని వినతి



ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఎచ్చెర్ల: చెరువుల మదుములను బాగు చేసేందుకు ఎంపీల్యాడ్ నిధులు మంజూరు చేయాలని ధర్మవరం పంచాయతీ సర్పంచ్ అల్లు కన్నబాబు, వ్యవసాయ సలహా బోర్డు కమిటీ సభ్యుడు అల్లు సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ నేత అరసవల్లి రామారావు కోరారు. ఈ మేరకు విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శనివారం వినతిపత్రం అందించారు. మునియాం చెరువు, బగ్గువాని చెరువు, దాలబంద చెరువు, కునుకువాని చెరువు, గొలబంద చెరువుల మదుములు దెబ్బతినడంతో సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. నిధుల మంజూరుకు ఎంపీ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

భక్తితత్వమే భాగవతం

శ్రీకాకుళం కల్చరల్: నవ విధ భక్తి మార్గాలను భాగవతంలో వివరించారని తెలుగు పండితులు పొందూరు సుధాకర్‌శర్మ అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో భాగవతం–భక్తితత్వం అనే అంశంపై శనివారం ప్రసంగించారు. గజేంద్ర మోక్షం, కుచేలోపాఖ్యానం, ప్రహ్లాద చరిత్ర, వామన చరిత్ర, ధృవోపాఖ్యానాలను తెలియజేస్తూ వాటిలో ఉన్న భక్తి తత్వాన్ని వివరించారు. కార్యక్రమంలో మందుల మోహనరావు, కోమలరావు, బి.స్వామిబాబు, పి.వి.ఎస్.ప్రసాద్, ఎం.నరసింహమూర్తి, లక్ష్మీ, అనూరాధ, ప్రభాకరరావు, కామేశ్వరరావు, బాబూరావు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి



పనులు పరిశీలిస్తున్న ఏపీవో శోభాదేవి

ఎచ్చెర్ల: ఉపాధి వేతనదారులు రెండు పూటలా సమయపాలన పాటించి పనులు చేస్తే కూలీ గిట్టుబాటు అవుతుందని ఏపీవో శోభాదేవి అన్నారు. శుక్రవారం రామజోగిపేటలోని కునుకువాని చెరువులో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశిత కొలతల్లో పనిచేస్తే గరిష్ట కూలీ అందుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది రావాడ రాము, సీహెచ్ సీతారాం పాల్గొన్నారు.

అభిమానుల అన్నదానం

శ్రీకాకుళం: అభాగ్యుల ఆకలి తీర్చడంలో సంతృప్తి ఉంటుందని రాష్ట్ర ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మెట్ట నాగరాజు అన్నారు. స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద శనివారం అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిచారు. కార్యక్రమంలో సుధీర్ వర్మ, తైక్వాండో శ్రీను, మోహన్,షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నోటా సంక్షేమం మాట

జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఎమ్మెల్యేలతో పాటు సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను వివరించారు. లబ్ధిదారుల అనుమతితో జగనన్న స్టిక్కర్లను ఇళ్లకు, మొబైల్ ఫోన్లకు అతికించారు.

– సాక్షి నెట్‌వర్క్



రణస్థలం: జె.ఆర్.పురంలోని రామతీర్థాలు వీధిలో జగనన్న మా భవిష్యత్ ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



గార: కళింగపట్నంలో పథకాలను వివరిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్



జి.సిగడాం: మర్రివలసలో పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): 44వ డివిజన్‌లో పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



శ్రీకాకుళం రూరల్: రాగోలులో ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న నాయకులు



లావేరు: వెంకటాపురంలో పథకాలు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ బల్లాడ హేమమాలిని రెడ్డి, నాయకులు